అమలుకాని క్యాట్ ఉత్తర్వులు!

- ఎబి వెంకటేశ్వరరావు పోస్టింగుపై చర్చ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ (క్యాట్) ఆదేశాలిచ్చి పది రోజులైనా ఉత్తర్వులు అమలుకు నోచుకోలేదు. 1989 బ్యాచ్‌కు చెందిన డిజి క్యాడర్ ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావును రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యతో శాఖాపరమైన కారణాలను చూపుతూ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల క్యాట్ తక్షణమే ఆయనను విధుల్లోకి తీసుకోవాలని స్పష్టం చేసింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు పోస్టింగ్ ఇవ్వకుండా కాలయాపన చేస్తుండటం పట్ల ఐపిఎస్‌లతోపాటు పోలీస్‌శాఖలో చర్చ నడుస్తోంది. ఎబి వెంకటేశ్వరరావుకు సర్వీస్ కేవలం 13 రోజులు మాత్రమే ఉండటంతో పోస్టింగ్‌లో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేస్తారా లేక విధుల్లో చేరకుండానే ఉద్యోగ విరమణ చేయాల్సి వస్తుందా అనే ప్రశ్న నెలకొంది. ఆయనకు మద్దతుగా జస్టిస్ ఫర్ ఎబివి పేరిట ప్రధాని, సుప్రీంకోర్టు న్యాయమూర్తికి పలువురు ఉత్తరాలు రాసే పనిలో నిమగ్నమయ్యారు. తనకు పోస్టింగ్ ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ఎన్నికల సంఘానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

లారీని ఢీకొన్న ఆర్‌టిసి బస్సు

లారీని ఢీకొన్న ఆర్‌టిసి బస్సు

- ఇద్దరు ప్రయాణికులు మృతి
- పది మందికి గాయాలు

ప్రజాశక్తి -బుచ్చిరెడ్డిపాలెం (నెల్లూరు జిల్లా)

ఆర్‌టిసి బస్సు లారీని ఢీకొన్న సంఘటనలో ఇద్దరు మృతి చెందారు. మరో పది మందికి గాయాలయ్యాయి. ఈ సంఘటన నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెం మండలం దామరమడుగు వద్ద శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ప్రకాశం జిల్లా కనిగిరి డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సు కనిగిరి నుంచి నెల్లూరు వైపు వెళ్తోంది. బుచ్చిరెడ్డిపాలెం మండలం దామరమడుగు వద్దకు రాగానే ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొంది. ఈ సంఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం గన్నవరం గ్రామానికి చెందిన మరియమ్మ (46), కంకణంపాడుకు చెందిన వేమవరపు డేవిడ్ (50) అక్కడికక్కడే మృతి చెందారు. పది మందికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో 47 మంది ప్రయాణికులు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

- వర్ధంతి సభల్లో వక్తలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిపిఎం అగ్రనేత పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో మరిన్ని ప్రజా ఉద్యమాలు నిర్మించడం, ప్రజా సమీకరణలు చేసి ప్రజలను చైతన్యం చేయడమే ఆయనకు అందించే ఘన నివాళని పలువురు వక్తలు పేర్కొన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి ఆదివారం ఉదయం సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సుందరయ్య చిత్రపటానికి మాజీ ఎంపి పి.మధు పూలమాలవేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా పి.మధు మాట్లాడుతూ సుందరయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించడంతోపాటు ఎన్నో ఉద్యమాలు, పోరాటాల్లో పాల్గొన్నారని పేర్కొన్నారు. దళితులు, మహిళలకు న్యాయం చేయాలని, దేశానికి స్వాతంత్ర్యం అవసరమని చిన్నతనంలోనే పోరాడారన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన జీవితాన్ని మననం చేసుకుని పునరంకితం అవ్వాలన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ పురోగమనానికి పోరాటాలు, ఉద్యమాలే కీలమని, నిరంతరం శ్రమచేసే, సంపద సృష్టించే ప్రజల కోసం పనిచేయడం ద్వారానే పార్టీ ముందుకు పోతుందని సుందరయ్య చెప్పారన్నారు. ప్రస్తుతం దేశానికి బిజెపి రూపంలో పెనుప్రమాదం ముందుకు వచ్చిందని అన్నారు. వారు అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ దేశభక్తి, నిరాడంబరత, త్యాగం సుందరయ్య సొంతమన్నారు. ఆయన నిర్వహించిన పోరాటాలను లోతుగా అధ్యయనం చేయాల్సి ఉందని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో సుందరయ్య పాత్ర ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, కె.సుబ్బరావమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.వి.నాగేశ్వరరావు, కె.ధనలక్ష్మి,

సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతున్న పి.మధు

కె.ఉమామహేశ్వరరావు, పి.మురళీకృష్ణ, డి.సుబ్బారావు, రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు, వృత్తిదారుల సంఘం నాయకులు భాస్కరయ్య తదితరులు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్, నాయకులు హనీఫ్ విప్లవ గేయాలు ఆలపించారు.

ప్రజా సమీకరణ ద్వారానే మార్పు
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్

ప్రజలను చైతన్యపర్చి పోరాటాల్లో సమీకరించడం ద్వారానే కమ్యూనిస్టు ఉద్యమం బలపడుతుందని, మార్పు వస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్ అన్నారు. వడ్డేశ్వరంలోని సుందరయ్య స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో సుందరయ్య చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్, వి.వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి డి.వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో తులసీదాస్ మాట్లాడుతూ కమ్యూనిస్టుగా నిరాడంబర జీవితం గడిపిన సుందరయ్య ఆదర్శనీయులని అన్నారు. జాతీయోద్యమం సమయం నుండే ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడాలని నినాదం తీసుకుందని, దానికి అనుగుణంగా ప్రజలను కదిలించడంలో సుందరయ్య రాసిన విశాలాంధ్రలో ప్రజారాజ్యం పుస్తకం ఎంతో తోడ్పడిందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా పాలస్తీనాకు సంఘీభావంగా విద్యార్థి ఉద్యమాలు జరిగాయని, వామపక్షాలకు అనుకూల ఉద్యమాలు ముందుకు వస్తున్నాయని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, సిపిఎం మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి జొన్నా శివశంకర్ మాట్లాడారు, తొలుత వక్తలను పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.హరికిషోర్ ఆహ్వానించారు.

నిత్య చైతన్య స్ఫూర్తి వ్యవసాయ కార్మిక సంఘం
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు

సుందరయ్య నిత్య చైతన్య స్ఫూర్తని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.సుబ్బారావు, వి.వెంకటేశ్వర్లు అన్నారు. వడ్డేశ్వరంలోని ప్రజా సంఘాల భవనంలో జరిగిన కార్యక్రమంలో సుందరయ్య చిత్రపటానికి వారు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతు కూలీలు, రైతాంగ ఉద్యమాల్లో సుందరయ్య చేసిన కృషి మరువలేనిదని తెలిపారు.

గుబులు రేపుతున్న పోస్టల్ బ్యాలెట్

- ఓట్లు చెల్లకపోతే ఎలా? • ఉద్యోగుల్లో ఆందోళన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోస్టల్ బ్యాలెట్ ఉద్యోగుల్లో గుబులు రేపుతోంది. ఎన్నికల విధులు నిర్వహించిన ఉద్యోగులు ఉపయోగించుకున్న పోస్టల్ బ్యాలెట్లలో ఎన్ని చెల్లకుండా పోతాయోననే ఆందోళన కనబడుతోంది. ఫారమ్12/12డి దాఖలు చేసే సమయంలో ఉద్యోగులు ఇచ్చే డిక్లరేషన్‌పై గెజిటెడ్ ఆఫీసరు ధ్రువీకరించాల్సి ఉంటుంది. కొన్ని ఫెసిలిటేషన్ కేంద్రాల్లో డిక్లరేషన్లపై గెజిటెడ్ అధికారులు సంతకం, డిజిగ్నేషన్ స్టాంప్‌తోపాటు అఫీషియల్ సీల్ వేయాల్సి ఉండగా, అనేకచోట్ల అలా జరగకపోవడమే ఉద్యోగుల ఆందోళనకు కారణమవుతోంది. 4.44 లక్షల మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని వినియోగించుకున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 56 వేల పోస్టల్ బ్యాలెట్లను ఎన్నికల కమిషన్ తిరస్కరించింది. అప్పటి ఎన్నికల్లో 2.62 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్స్‌ను వినియోగించుకోగా, ఈ దఫా ఎన్నికల్లో అన్ని విభాగాలు కలుపుకుని 4.97 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్స్‌లో ఓటర్ల ప్రమేయం లేకుండా జరిగిన లోపాల నేపథ్యంలో గెజిటెడ్ సంతకం, అఫీషియల్ సీల్, డిజిగ్నేషన్ స్టాంప్ లేని ఓట్లను పరిగణనలోకి తీసుకోవాలంటూ టిడిపి ఈ నెల 10, 17 తేదీల్లో ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లింది. అయితే ఇప్పటి వరకు ఇసి నుంచి దీనికి సంబంధించి ఎటువంటి ప్రకటన వెలువడలేదు.

దళిత యువకుడిపై ముగ్గురు దాడి

ప్రజాశక్తి - కామవరపుకోట (ఏలూరు జిల్లా)

మూత్ర విసర్జన చేశారనే నెపంతో దళిత యువకుడిపై అగ్రకులానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటన ఏలూరు జిల్లా కామవరపుకోట మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటుపల్లి పంచాయతీ పరిధిలోని కంఠమనేనివారిగూడేనికి చెందిన దళిత యువకుడు గెడ్డం రవితేజ శనివారం రాత్రి తన స్నేహితులతో కలిసి హెచ్‌పిసిఎల్ భవనం సమీపంలో రోడ్డు పక్కన మూత్ర విసర్జన చేస్తుండగా అక్కడ మద్యం సేవిస్తున్న అదే గ్రామానికి చెందిన గద్దె సుభాష్, జలపర్తి రాహుల్, కొమ్మిన రత్నాజీ ఇక్కడ ఎందుకు మూత్ర విసర్జన చేస్తున్నావంటూ కులం పేరుతో దూషిస్తూ దాడి చేశారు. స్థానికులు ఘటనా స్థలానికి చేరుకునే సరికి దాడికి పాల్పడిన వారు అక్కడి నుంచి పరారయ్యారు. గాయపడిన రవితేజను చింతలపూడి ప్రభుత్వ ఆస్పత్రికి స్థానికులు తరలించారు. బాధితుడు గెడ్డం రవితేజ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దళిత యువకుడిపై దాడి చేసిన వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ డిమాండ్ చేశారు. రవితేజకు మెరుగైన వైద్యం అందించాలని, బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు. దళిత యువకుడిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీ హక్కుల సాధన సమితి నాయకులు టివిఎస్.రాజు డిమాండ్ చేశారు.

కిర్గిజ్‌లో బిక్కుబిక్కుమంటున్న విద్యార్థులు

- దాడి జరిగే అవకాశముందని విద్యార్థుల ఆందోళన

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వైద్య విద్యను అభ్యసించేందుకు వెళ్లిన దక్షిణ ఆసియా విద్యార్థులపై స్థానిక అల్లరి మూకలు దాడులు చేస్తున్నాయన్న ప్రచారం జోరుగా సాగుతోంది. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురానికి చెందిన విద్యార్థి అక్మల్.. వైద్య విద్యను అభ్యసించడానికి కిర్గిజ్ వెళ్లారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తమ కుమారుడి పరిస్థితి ఏమిటోనని ఎప్పటికప్పుడు యోగక్షేమాలు అడిగి తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏ క్షణానికి ఏం జరుగు తుందోనని బిక్కుబిక్కుమని గడుపుతున్నామని తమ తల్లిదండ్రులకు విద్యార్థులు చెప్పడంతో వారు మరింత కంగారుపడుతున్నారు. ఇప్పటికే బంగ్లాదేశ్, పాకిస్తాన్ ప్రభుత్వాలు ప్రత్యేక విమానాల ద్వారా తమ విద్యార్థులను స్వస్థలాలకు చేర్చే ప్రక్రియను ప్రారంభించాయని విద్యార్థులు చెబుతున్నారు. భారత విద్యార్థులను సురక్షితంగా స్వస్థలాలకు చేర్చే ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

భారతదేశం నుంచి సుమారు 15వేల మంది విద్యా ర్థులు కిర్గిజ్ వెళ్లినట్లు అంచనా. ఆ దేశ రాజధాని బిష్కెక్‌లోనే అత్యధిక మంది భారతీయ విద్యార్థులు వైద్య విద్యను అభ్య సిస్తున్నారు.

పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది
: అక్మల్, హిందూపురం వాసి

పరిస్థితి అంత సజావుగా లేదని కిర్గిజ్‌లో మొదటి సంవత్సరం వైద్యవిద్యను అభ్యసిస్తున్న శ్రీసత్యసాయి జిల్లా హిందూపురానికి చెందిన విద్యార్థి అక్మల్ ప్రజాశక్తికి తెలిపారు. ఎప్పుడు ఏమి జరుగుతుందోనన్న భయం వెంటాడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

తక్షణం కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని భారతీయ విద్యార్థులను స్వస్థలాలకు చేర్చేందుకు ఏర్పాట్లు చేయాలని కోరారు. ఆదివారం కూడా దాడులు జరిగినట్టు చెప్పారు.

కిర్గిజ్‌స్తాన్‌లో భారతీయులు అప్రమత్తంగా ఉండాలి

- ఎపిఎన్‌ఆర్‌టిఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కిర్గిజ్‌స్తాన్‌లో ఉంటున్న భారతీయ పౌరులు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని భారత విదేశాంగశాఖ మార్గదర్శకాలు జారీ చేసిందని ఎపిఎన్‌ఆర్‌టిఎస్ వెల్లడించింది. అత్యవసరమైతే ఆ దేశంలోని భారత రాయబార కార్యాలయం ఏర్పాటుచేసిన హెల్ప్‌లైన్ నెంబర్ 0555710041ను సంప్రదించాలని ఎపిఎన్‌ఆర్‌టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తోందని తెలిపింది. విద్యార్థులు వసతి గృహాల్లోనే ఉండాలని, రాయబార కార్యాలయంతో నిత్యం అందుబాటులో ఉండాలని సూచించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశానుసారం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలను అనుసరిస్తూ పరిస్థితిని తెలుసుకుంటున్నామని పేర్కొంది. శనివారం నలుగురు తెలుగు విద్యార్థులు తమ హెల్ప్‌లైన్‌ను సంప్రదించారని తెలిపింది. అల్లర్లు జరుగుతున్న ప్రదేశాల నుంచి దేశ, తెలుగు విద్యార్థులందరూ సురక్షిత ప్రదేశాల్లో ఉన్నారని వివరించింది. ఎపికి చెందిన ప్రజలు, విద్యార్థులు 918632340678, 918500027678 తమ హెల్ప్‌లైన్ నెంబర్లను, ingo@apnrts.com, helpline@apnrts.com మెయిల్స్ ద్వారా సంప్రదించాలని వెల్లడించింది.

మరోసారి పోలీసుల అదుపులో ఉయ్యూరు లోకేష్

- శాటిలైట్ ఫోన్ స్వాధీనం

ప్రజాశక్తి - గన్నవరం

గన్నవరం విమానాశ్రయంలో ఉయ్యూరు లోకేష్ బాబును మరోసారి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈనెల 17వ తేదీ అర్ధరాత్రి సిఎం జగన్ లండన్ వెళ్లేందుకు విమానాశ్రయానికి వస్తున్న సమయంలో ఆయనకు దగ్గరగా అనుమానాస్పదంగా తిరగడంతో పోలీసులు తనిఖీ చేశారు. టికెట్ లేకపోవడం, సరైన సమాధానం చెప్పకపోవడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. అనంతరం 41ఏ నోటీసు ఇచ్చి శనివారం ఆయనను పంపేశారు. తిరిగి ఆదివారం మరోసారి ఢిల్లీ వెళ్లేందుకు ఆయన గన్నవరం విమానాశ్రయానికి వచ్చారు. విమానాశ్రయ అధికారుల తనిఖీల్లో లోకేష్ నుంచి శాటిలైట్ ఫోన్ బయటపడింది. దీంతో అధికారులు గన్నవరం పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకుని విచారించారు. కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా శాటిలైట్ ఫోన్ వినియోగిస్తున్నట్లు గుర్తించారు. శాటిలైట్ ఫోన్ ఇక్కడ వినియోగించకూడదన్న విషయం తనకు తెలియదని లోకేష్ సమాధానం చెప్పినట్లు తెలిసింది. ఆ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆయన నుంచి అఫిడవిట్ తీసుకుని పంపేశారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం వెంకటాయపాలెం గ్రామానికి చెందిన లోకేష్.. గతంలో అమెరికాలో డాక్టర్‌గా పనిచేసి రిటైరయ్యారు.

సిఎం కాన్వాయ్‌ను అడ్డుకునేందుకు లోకేష్ ప్లాన్ : గన్నవరం సిఐ ప్రసాద్

విమానాశ్రయంలో శుక్రవారం అర్ధరాత్రి సిఎం కాన్వాయిని అడ్డుకోవాలనే ఉద్దేశంతో కొందరు వ్యక్తులు సిద్ధపడుతున్నట్లుగా తెలిసి లోకేష్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు గన్నవరం సిఐ ప్రసాద్ తెలిపారు. సిఎం రాక సమయంలో గన్నవరం విమానాశ్రయంలో చోటుచేసుకున్న ఘటనపై శనివారం ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం... గన్నవరం పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు విమానాశ్రయం వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, విమానాశ్రయంలో సుమారుగా 60-65 ఏళ్ల వయస్సు కలిగిన వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతుండడం గమనించారు. ఆ వ్యక్తి వివరాలు అడగ్గా.. ఆయన సరైన సమాధానం చెప్పలేదు.

సిఎం రాకకు ఏదైనా ఆటంకం కలుగుతుందేమోనని ముందస్తు చర్యలో భాగంగా ఆ వ్యక్తిని గన్నవరం పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి విచారించారు. ఆయన వద్ద అందుబాటులో ఉన్న గుర్తింపు కార్డులను పరిశీలించారు. ఆ వ్యక్తి పేరు ఉయ్యూరు లోకేష్ బాబు అని, ప్రస్తుతం గుంటూరులో నివాసం ఉంటున్నారని, అమెరికా పౌరసత్వం ఉందని గుర్తించారు. తాను డాక్టర్‌గా పనిచేస్తున్నట్లు లోకేష్ వెల్లడించాడు. ఆయన మొబైల్ ఫోన్ పరిశీలించగా వివిధ వాట్సప్ గ్రూపుల్లో 'సిఎం కాన్వాయ్‌ని అడ్డుకోవడానికి అందరూ రావాలి' అని పిలుపునిచ్చిన సమాచారం ఉండడాన్ని గమనించారు. ఈ సమాచారాన్ని వివిధ వాట్సప్ గ్రూపుల్లో పెట్టినట్లు గుర్తించి కేసు నమోదు చేశారు. అయితే పోలీసులు తన పట్ల దురుసుగా ప్రవర్తించినట్లు, కొట్టినట్లు వివిధ మాధ్యమాల్లో లోకేష్ పోస్టులు పెడుతున్నారని, ఇది వాస్తవం కాదని సిఐ వివరణ ఇచ్చారు.

క్యూలైన్లలో వేచి ఉన్న యాత్రికులు

శ్రీవారి దర్శనానికి 24 గంటలు

- కొనసాగుతున్న యాత్రికుల రద్దీ

ప్రజాశక్తి- తిరుమల

తిరుమలలో గత మూడు రోజులుగా యాత్రికుల రద్దీ కొనసాగుతోంది. వేసవి సెలవులతో పాటు వారాంతపు రద్దీతో దేశం నలుమూలల నుంచి వచ్చిన యాత్రికులతో తిరుమల పోటెత్తింది. విద్యార్థులకు దాదాపు అన్ని పరీక్షలు పూర్తయినందున అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్డులోని ఆక్టోపస్ వద్ద నుంచి క్యూలైన్లలో యాత్రికులు బారులు తీరారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటల నివేదిక ప్రకారం ఆక్టోపస్ సర్కిల్‌లో లైన్‌లోకి ప్రవేశించిన యాత్రికులకు శ్రీవారి దర్శనం దాదాపు 24 గంటల సమయం పడుతోంది. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆదేశాల మేరకు యాత్రికుల సౌకర్యాలు, క్యూలైన్లను నిరంతరాయంగా అధికారులు పర్యవేక్షిస్తున్నారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, తిరుమలలోని అన్నప్రసాద కౌంటర్లు, నారాయణగిరి ఉద్యానవనాలలో పాటు యాత్రికుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలలో ఆహారం, పాలు, తాగునీరు అందించేందుకు టిటిడి విస్తృత ఏర్పాట్లు చేసింది.

UNIMONI FINANCIAL SERVICES LIMITED
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం UNI MONI FINANCIAL SERVICES LIMITED ద్వారా 23.05.2024 ఉదయం 10.00 గంటలకు దిగువ ఇవ్వబడిన సంబంధిత కేంద్రాలలో నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేస్తున్నాం. వేలం వేయబోయే బంగారు ఆభరణాలు బకాయిలు చెల్లించడంలో విఫలమైన మా వివిధ కస్టమర్ల రుణఖాతాలకు చెందినవి., ఈ రుణ గ్రహీతలకు మా వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడ్డాయి. మా వివిధ కస్టమర్లు గడువు పెరిగిన ఋణం తిరిగి చెల్లించనందున వేలం వేయడం జరుగుతుంది. ఈ క్రింద వేలం వేయబడే బంగారు ఆభరణం బ్రాంచ్‌పేరుతో పేర్కొన్నాం.

Auction Centre Address & Loan Nos: VIJAYAWADA (VIJ - D No: 28/1/18, Ground Floor, Opp Hotel Raj Towers, Eluru Road, Vijayawada -520002, Contact no : 9866682603) 2062863, 2062866, 2047957, 2064178. AMALAPURAM (APM - P Suryanarayana Bldg, Knf Rd first Floor, No.6 Dr Br Ambedkaamalapuram, Konaseema, Amalapuram - 533201, Contact no : 9100778707) 2079639, 2058232. BHIMAVARAM (BVM - Ground Floor, Bldg No 22-10-18Tatavarthy Vari Street, Opp Idbi Bank, Bhimavaram - 534201, Contact no : 9989773593) 2025499, 2062591, 2061681, 2061709, 2026920, 2062790, 2025589, 2046623, 2062303, 2061918, 2011062, 2029797, 2030013, 2063966, 2063987, 2064955, 2065303, 2055636, 2080569, 2065816, 2080273, 2070711, 2048387. ELURU (ERU - First Floor, 23-B-5-7 Edaravari Street, Near Axis Bar R Peta, Eluru - 534002, Contact no : 9949685220) 2077592. GAJUWAKA (GKA - 7-15-15, Ist Floor, Sesha Arcadnh - 5, 6 Lanes Highway Roadold Gajuwaka - 530026, Contact no : 9959899322) 2073637, 2011295, 2030001, 2046429, 2082846, 2082950. KAKINADA (KNA - 13-1-52, Ist Floor, Above Sbi, Main Road, Suryaraokakinada, Kakinada - 533001, Contact no :9959617250) 2043917, 2026786, 2025351, 2024271, 2047123, 2063946, 2064070, 2076268, 2076488, 2066601, 2010898, 2056920, 2060436, 2061301, 2076685, 2079172.

(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

OMKARA
ASSETS RECONSTRUCTION Pvt. Ltd.

ఓంకార అసెట్స్ రికన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
CIN:U67100TZ2014PTC020363
నమోదిత కార్యాలయం: 9, ఎమ్.పి.నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూరు-641607. ఫోన్: 04212221144
కార్పొరేట్ ఆఫీస్: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి. కేల్కర్ మార్గ్, ఆర్.జి. గద్కారి చౌక్, దాదర్ (పశ్చిమం), ముంబై-400028.

(అనుబంధం-4-ఎ (రూల్ 8(6) నిబంధనను చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం కొరకు పబ్లిక్ నోటీసు

ఇ-వేలం తేది : 05 జూన్ 2024

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) నిబంధనను చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.

రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు మరియు ప్రత్యేకంగా సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా దిగువ వివరించిన చర మరియు స్థిరాస్తి సెక్యూర్ క్రెడిటార్ కు తనఖా/ఛార్జ్ చేయబడినవి, మెసెర్స్.డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకోబడ్డాయి. లక్ష్మీ విలాస్ బ్యాంక్ లిమిటెడ్ (ఇప్పుడు డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్) వైడ్ అప్పగింత ఒప్పందం తేది : 30.11.2023 ప్రకారం క్రింద వివరించిన రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతల రుణాన్ని **ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఓ.ఎ.ఆర్.పి.ఎల్)** ఇది కంపెనీల చట్టం, 1956లోని నిబంధనల క్రింద పొందుపరచబడిన కంపెనీ కి కేటాయించబడింది మరియు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సెక్యూరిటైజేషన్ అండ్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీగా నమోదు చేయబడింది. మరియు దాని నమోదిత కార్యాలయం: 9, ఎం.పి.నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్-641607 మరియు కార్పొరేట్ ఆఫీసు: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి.కేల్కర్ మార్గ్, ఆర్.జి.గద్కారి చౌక్, దాదర్ (పశ్చిమం) ముంబై-400028 వద్ద, ఓంకార పిఎస్-07/2023-24 ట్రస్ట్.

తదుపరి, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన అధీకృత అధికారి ద్వారా సెక్యూర్డ్ అసెట్(లు) భౌతికంగా స్వాధీనం చేసుకోబడ్డాయి. రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావల్సిన క్రింద వివరించిన బకాయిల రికవరీ కొరకు పేర్కొనబడిన ఆస్తు(లు) "ఎక్కడ ఉందో అలాగే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ప్రాతిపదికన క్రింద వివరించిన తేదీలో విక్రయించబడతాయి. రిజర్వు ధర, ధరావత్తు మొత్తం డిపాజిట్ (ఇఎమ్‌డి) మరియు ఇతర వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.:

రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతల పేరు	స్థిరాస్తి వివరణ	బకాయి మొత్తం రూ.లో	డిమాండ్ నోటీసు తేది / స్వాధీనత తేది	రిజర్వు ధర (రూ.)	ఇఎమ్‌డి (రూ.)	తనిఖీ తేది మరియు సమయం	ఇంక్రిమెంట్ విలువ
లక్ష్మీ మార్బుల్స్ అండ్ ఎంటర్‌ప్రైజెస్	రెసిడెన్షియల్ అపార్టుమెంట్ : తూర్పు గోదావరి జిల్లా, కడియం సబ్ రిజిస్ట్రీ, రాజమండ్రి రూరల్, పాంకుమ్‌పేట పంచాయతీ, చైతన్య నగర్, ఆర్.ఎస్.నం.38/1 విజేత అపార్టుమెంట్ యొక్క 2వ అంతస్తులో ఫ్లాట్ నం.ఎస్-3 పూర ఎ.లు. 14-17 సెంట్లు, ఉత్తరం తూర్పు మూల కొలత 800 చ.అ.లు. కె.వాసు బాబు, తండ్రి. అప్పయ్య ద్వారా యజమాని కలిగి ఉన్న అంశం నం.1 : ఫ్లాట్ నం.19 205.5 చ.గ.లు. మరియు అంశం నం.2 : ఫ్లాట్ నం.21 203.65 చ.గ.లు. 2 అంశములలో ఖాళీ సైట్ మొత్తం 409.15 గ.లు.	31.03.2024 నాటికి రూ. 1,10,35,737/- (ఒక కోటీ పది లక్షల ముప్పై ఐదు వేల ఏడు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే)	11.09.2019 / 12.11.2020	Rs. 19,80,000/-	Rs. 1,98,000/-	29.05.2024	Rs. 20,000/-
లక్ష్మీ మార్బుల్స్ అండ్ ఎంటర్‌ప్రైజెస్	రెసిడెన్షియల్ అపార్టుమెంట్ : తూర్పు గోదావరి జిల్లా, పాలచెర్ల, దివాన్ చెరువు గ్రామ పంచాయతీ గ్రామం, హిల్ కాలనీ, పిఆర్ నం.73/5, ఎస్.నం.507/2 నవ్య సాయి రెసిడెన్సీ, 3వ అంతస్తులో ఫ్లాట్ నం.సి-3, లే అవుట్ ఆమోదంలో ఆర్.ఎస్.నం.507/1, ఫ్లాట్ నం.17 విస్తీర్ణం 342 చ.గ.లు. అవిభక్త, అనిశ్చిత ఉమ్మడి 1/10వ వాటా అనగా.. 34.22 చ.గ.లు. కొలత 850 చ.అ.లు. యజమాని కె. వాసుబాబు, తండ్రి. అప్పయ్య			Rs. 21,60,000/-	Rs. 2,16.000/-	29.05.2024	Rs. 25,000/-
లక్ష్మీ మార్బుల్స్ అండ్ ఎంటర్‌ప్రైజెస్	కొత్త అలకపురి లే అవుట్ వైపు ద్వారా డో.నం.2-135 (వద్ద) 508/5 వద్ద ఉన్న ఖాళీ సైట్, పూర ఎసి. 10-92 సెంట్లు, పడమర ఉత్తరం లో ఎసి. 5-46 సెంట్లు, మధ్యలో ఎసి. 1-85 సెంట్లు, పడమర వైపు ఎసి. 0-32 1/2 సెంట్లు, స్థలం తూర్పు బిట్ 500 చ.గ.లు. ఖాళీ సైట్ బయట 773 చ.గ.లు., పిడింగొయ్య గ్రామం, రాజమండ్రి రూరల్, ఆంధ్రప్రదేశ్. యజమాని కె.వాసుబాబు, తండ్రి. అప్పయ్య		11.09.2019 / 19.12.2019	Rs. 38,70,000/-	Rs. 3,87,000/-	29.05.2024	Rs. 50,000/-

ఇఎమ్‌డి చెల్లింపు మరియు బిడ్ ఫారం సమర్పణ కొరకు చివరి తేది : 04.06.2024, సా.6.00 గం. వరకు
వేలం తేది మరియు సమయం తేది: 05.06.2024, సమయం : సా. 05.00 గం.

వేలం షరతులు మరియు నిబంధనలు :
1. ఇఎమ్‌డిని డిపాజిట్ చేసిన మరియు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ని సృష్టించడం, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్ సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలైన వాటిలో సహాయం అవసరమయ్యే ఉద్దేశించిన బిడ్డర్లు, ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెసెర్స్. సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, టెలి హెల్ప్‌లైన్ : +91-7291981124/25/26, హెల్ప్‌లైన్ ఇ మెయిల్ ఐడి : **support@bankeauctions.com** లేదా శ్రీ.భావిక్ పాండ్య, మొబైల్:88666 82937 ఇ మెయిల్- **maharashtra@c1india.com** ని సంప్రదించవచ్చు.
2. ఆస్తి షెడ్యూల్ యొక్క తనిఖీ ఆస్తికి సంబంధించిన ఏవైనా ప్రశ్నలకు ఆసక్తిగల వ్యక్తులు అధీకృత అధికారి: షకీల్ నిపాని (మొబైల్-9167490977) ఇ మెయిల్ : **shakil.nipani@omkaraarc.com** వద్ద లేదా పైన వివరించిన చిరునామాలో పని రోజులలో ఆఫీసు వేళలో సంప్రదించగలరు.

విక్రయం యొక్క నియమాలు మరియు షరతుల వివరాల కొరకు దయచేసి అందించిన లింక్ http://omkaraarc.com/auction.php లో చూడండి.

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1) క్రింద విక్రయం కొరకు చట్టబద్ధమైన నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1) కింద మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 నిబంధనల ప్రకారం ఈ నోటీసు కూడా పై రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతల యొక్క రుణ ఖాతా కి ముప్పై (30) రోజుల తప్పనిసరి నోటీసు, పైన పేర్కొన్న తేదీ మరియు సమయాలలో పబ్లిక్ వేలం ద్వారా అమ్మకాలను నిర్వహించడం గురించి వారికి తెలియజేయడం ద్వారా, వారు కోరుకున్నట్లయితే, ఖర్చు మరియు ఖర్చులతో పాటు పైన పేర్కొన్న బకాయిలను చెల్లించడం ద్వారా ఆస్తులను రీడీమ్ చేసుకోవాలనే సలహా ఇవ్వడమైనది. చెల్లింపులో డీఫాల్ట్ అయినట్లయితే, అధీకృత అధికారి/సెక్యూర్ క్రెడిటర్ యొక్క అభీష్టానుసారం ఆస్తిని సెక్యూరిటీ ఇంట్రస్ట్ (అమలు) రూల్, 2002లోని రూల్ 8 (5) ప్రకారం నిర్దేశించిన విధంగా ఏదైనా మోడ్‌లో విక్రయించబడవచ్చు.

తేది: 20.05.2024
ప్రదేశం: ముంబై

సం/-అధీకృత అధికారి, ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
(దీని సామర్థ్యంతో ఓంకార పిఎస్ 07/2023-24 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తుంది)

Utkarsh Small Finance Bank
Aapki Ummeed Ka Khaata
(A Scheduled Commercial Bank)

జోనల్ ఆఫీసు: 07-01-58, కాన్‌కోర్డ్ హౌస్, లాల్‌బంగ్లా ఎదురుగా, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500 012.
రిజిస్టర్డు ఆఫీసు: ఉత్కర్ష్ టవర్, ఎన్‌హెచ్-31 (ఎయిర్‌పోర్టు రోడ్), సెహమల్‌పూర్, కాజీసరాయి, హర్‌హువా, వారణాసి, యు.పి.-221 105.

స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ (సెక్యూరిటీ) ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అధీకృత అధికారి, ప్రతి ఖాతాకు ఎదురుగా పేర్కొన్న తేదీలలో డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలను సదరు నోటీసులు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరినారు.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ప్రతి ఖాతాకు ఎదురుగా పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తులను స్వాధీనంచేసుకున్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తులతో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తులతో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** కు ప్రతి ఖాతాకు ఎదురుగా పేర్కొన్న మొత్తాలను మరియు దానిపై వడ్డీని చెల్లించుటకులోబడి ఉంటుంది.

సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) పై దిగువ వివరించిన రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

క్ర. సం.	బ్రాంచి పేరు	ఖాతా పేరు	రుణగ్రహీత/హామీదారు (ఆస్తి యజమాని) పేరు	డిమాండ్ నోటీసు తేది	స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తాలు
1	హైదరాబాద్	1542140000006762	1. వేముల లక్ష్మీ పార్వతి భర్త వేముల విష్ణు (రుణగ్రహీత) & 2- వేముల విష్ణు తండ్రి వాదినారాయణ (తాకట్టుదారు/సహ-రుణగ్రహీత)	12/02/2024	17/05/2024	₹ 7,26,708/-
ఆస్తుల వివరణ: గ్రామం& గ్రామపంచాయతి ఎ. గోకవరం, మండలం-ఉంగుటూరు, ఎస్‌ఆర్‌ఓ భీమడోలు, జిల్లా-ఏలూరు, ఆం.ప్ర. వద్ద రెవెన్యూ సర్వే నం.75/3, డోర్ నం.1-56 వద్ద 162చ.గ.ల విస్తీర్ణంతోగల ఆస్తి యొక్క మొత్తం భాగం. ఆస్తి సరిహద్దులు: తూర్పు: ఆకుల శ్రీనుకు చెందిన 39అ.ల ఇంటి సైటు, పడమర: 42అ.లు-పంచాయతి రోడ్, ఉత్తరం: మిద్దె శ్రీనుకు చెందిన 40అ.ల ఇంటి సైటు, దక్షిణం: బొర్ర శ్రీరాములుకు చెందిన 32అ.ల ఇంటి సైటు.						
2	హైదరాబాద్	1542140000006391	శ్రీమతి కాకర్ల శ్రవంతి భర్త కాకర్ల శివరామ కృష్ణ (తాకట్టుదారు/రుణగ్రహీత) & కాకర్ల శివరామ కృష్ణ తండ్రి సత్యనారాయణ (సహ-రుణగ్రహీత)	12/02/2024	18/05/2024	₹ 7,20496/-
ఆస్తుల వివరణ: గ్రామం& పంచాయతి రుద్రకూరు, సర్వే నం.236, అసెస్మెంట్ నం.450, కొత్త వార్డు నం.2, పాత వార్డు నం.3, మండలం-దేవరపల్లి, ఎస్‌ఆర్‌ఓ. కొవ్వూరు, జిల్లా- ప.గోదావరి, ఆం.ప్ర.-534313 వద్ద గల 563.75చ.గ.లు అనగా., 471.368చ.మీ.ల విస్తీర్ణంతో ఇంటి నం.3/49గల ఆస్తి యొక్క మొత్తం భాగం. ఆస్తి సరిహద్దులు: తూర్పు: 12అ.ల వెడల్పు వదిలిన 55అ.ల నడక దారి, పడమర: 59అ.లు-దుగ్గిన రామారావుకు చెందిన సైటు, ఉత్తరం: 89అ.ల వెడల్పు 6అ.ల దారి, దక్షిణం: 89అ.లు-కాకర్ల శివరామకృష్ణ ప్రహరీగోడ.						
3	హైదరాబాద్	1542140000006128	బుక్కా భీమరాజు తండ్రి బుక్కా బాబూరావు (తాకట్టుదారు/రుణగ్రహీత)& బుక్కా బాబూరావు తండ్రి భద్రయ్య (సహ-రుణగ్రహీత)	07/02/2024	17/05/2024	₹ 4,41500/-
ఆస్తుల వివరణ: గ్రామం-లంబడిగూడెం, పంచాయతీ& మండలం-వెల్లమిల్లి, తాడేపల్లిగూడెం, ప.గోదావరి, ఆం.ప్ర.-534411 వద్ద ఆర్.ఎస్.నం.21/2బి, 242చ.గ.ల విస్తీర్ణంతో కొత్త డోర్ నం.6-48, పాత డోర్ నం.6-133/1గల ఆర్‌సిసి ఇంటి ఆస్తి మొత్తం భాగం. ఆస్తి సరిహద్దులు: తూర్పు: మేదవంకల వెంకటేశ్వర్లుకు చెందిన సైటు, పడమర: రోడ్డు, ఉత్తరం: వరిదే గున్నయ్యకు చెందిన సైటు, దక్షిణం: జరపాల రాజేశ్‌కు చెందిన సైటు.						
4	హైదరాబాద్	1542140000006406	1-మామిడి పూరన్ చంద్ర తండ్రి శ్రీనివాసులు (రుణగ్రహీత) & 2-మామిడి కీర్తి కిరణ్ కిమారి భర్త మామిడి పూర్ణచంద్ర (తాకట్టుదారు/సహ-రుణగ్రహీత)	12/02/2024	18/05/2024	₹ 11,37,821/-
ఆస్తుల వివరణ: గ్రామం-కొలమూరు, కొలమూరు గ్రామపంచాయతి పరిధిలో, మండలం-రాజమహేంద్రవరం రూరల్, జిల్లా-తూర్పు గోదావరి, ఆం.ప్ర.-533102 వద్ద ఆర్ఎస్‌వై నం.512/4లో 150చ.గ.ల విస్తీర్ణంతో డోర్ నం.1-144గల ఇంటి దగ్గర ఓపెన్ ప్లాట్ నం.18 వద్ద ఆస్తి యొక్క మొత్తం భాగం. ఆస్తి సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.19కు చెందిన 30అ.ల సైటు, పడమర: 24అ.ల వెడల్పు కొరకు 30అ.ల రోడ్డు, ఉత్తరం: 45అ.ల పంచాయతి రోడ్, దక్షిణం: ప్లాట్ నం.17కు చెందిన సైటు.						

తేది: 20.05.2024,
ప్రదేశం: హైదరాబాద్

సం/-
(అధీకృత అధికారి)
ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.